
10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు



## పార్కింగ్ , డంపింగ్ యార్డుగామారుతున్న

# తహాశీల్దార్ కార్యాలయం

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**





గిద్దలూరు లోని తహాశీల్దార్ కార్యాలయం పార్కింగా స్థలంగా, ఒక డంపింగ్ యార్డుగామారుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు . కార్యాలయంలో పనిఉన్నా లేకున్నా వచ్చి ద్విచక్ర వాహనాలను ఫోర్ వీలర్స్ను పార్కింగ్ చేస్తుంటారు . కార్యాలయం నిండా వాహనాలు కనిపిస్థాయి .ఏదేమైనా గ్రామాలు వెళ్లేవారు ఇక్కడే తమ వాహనాలను పార్క్ చేసి రెండు మూడు రోజుల తరువాత తీసుకెళ్తారు మరి కొందరు తమ ఇండ్ల వద్ద పార్కింగ్ లేకున్నా ఇక్కడే తెచ్చి పార్కింగ్ చేస్తారు కూడా. అయినా తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదు .ఇదిలా ఉండగా కొందరు అదేప్రాంగణం లో ఉన్న అన్నా క్యాంటీన్ వెనుకవైపు న యూరినల్స్ గా కూడా వినియోగిచుకుంటున్నారు , బయటి బడ్డీ బ్యాంకులనుడి వచ్చే వ్యర్థాలను అక్కడేవేస్తున్నారు . బంకుల కొయ్యలు రేకులు ఈప్రాంగణం లో వేస్తుండటం మూలంగా ఇదిఒక డంపింగ్ యార్డు, గామారుతుంది. ఇదే ప్రాంగణంలో ఫైర్ స్టేషన్ , పాత పోలీస్టేషన్, సబ్ ట్రెజరీ , పాతకోర్టు , తదితర కార్యాలయాలు ఉన్నాయి , విశాలమైన ప్రాంగణం ఉన్నపటికీ మంచి మొక్కలు నాటి పర్యావరణ కు కృషి చేద్దామనే ఆలోచన లేకుండా పోయింది కాక బహిర్భూమి గా వాడుకుంటున్న చెత్తాచెదారం వేస్తున్నా పట్టించుకోక పోవటం విచిత్రంగాఉండని అంటున్నారు ప్రస్తుతం ఉన్నచెట్లకే గతిలేకుంటే కొత్త మొక్కలు ఎక్కడ అనే ప్రశ్న ఉదయిస్తుంది. డంపింగ్ యార్డుగామారుతున్నా చూస్తున్నారే తప్ప దాని రూపురేఖలు మారుద్దామనే ఆలోచన ఆప్రాంగణం లో పని చేస్తున్న ఏ అధికారికి తట్టక పోవటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికయినా అధికారులు పట్టించుకోని తహాశీల్దార్ కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### 1,81,405 మంది కుటుంబాల

# ఆశలన్నీ మంత్రి లోకేష్ పైనే

***ఏపీ టెట్ ఫలితాలతో ఆందోళనలో అభ్యర్థులు***

***డి ఎస్సీ నోటిఫికేషన్ వా యిదా తమ కోసం ఆలోచిం చేందుకేనా?, అని ఆశ***

***మంత్రి నారా లోకేష్ నిర్ణయా నికై ఎదురుచూపులు***

***టెట్ కమ్ టి ఆర్ టి ప్రకటి స్తారేమోనని, నిరుద్యోగ ఉపా ధ్యాయ ఉద్యోగార్థుల ఎదురు చూపులు***

***సానుకూల నిర్ణయం తీసు కుంటే ప్రభుత్వానికి ఎంత మం చి పేరు వస్తుందో,***

***ఏదైనా అన ర్థం జరిగినా అంతే అప్రతిష్ట పాలయ్యే ప్రమాదం***

**చీరాల, నవంబర్ 07,పెన్ పవర్**

ఇటీవల విడుదలైన టెట్ ఫలితాలు, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థుల జీవితాలను నిరాశ నిస్పృహ లలో కి నెట్టేశాయి. ఏం జరిగిందో తెలియదు కానీ, ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో,రాసినవారిలో ఇంచుమించు సగం మంది, అర్హత సాధించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

**ప్రభుత్వ ప్రతిష్ట పై ప్రభావం..:** కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై, టెట్ లో అర్హత సాధించలేని 1,81,705 నిరు ద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థు లభవిష్యత్తు ఆధారపడిఉంది. డీఎస్సీ లోపు



మరోసారి టెట్, లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వ హించడం, అది కూడా కుదరని పక్షంలో, టెట్ లో క్వాలిఫై అయినా కాక పోయినా, డీఎస్సీ లో పోటీపడే అవకాశం ఇవ్వటం(గతంలో టెట్ మా ర్కులలో 20శాతం, డిఎస్సీలో సాధించిన మార్కులలో 80శా తం లెక్కించి, నియామకం చేపట్టినట్లు టెట్ క్వాలిఫై కాని వారి కి ఆ 20శాతం తగ్గించి అవకా శం ఇస్తే, మిగిలిన 80 శాతానికి వారు పోటీపడే అవకాశం)ద్వా రా, కొంత వారికి ఉపశమనం కలిగే అవకాశం ఉంది.

**ఓటర్ల లెక్కన కూడా ప్రభు త్వం పై పరోక్ష ప్రభావం...:** 1,81,405 మంది నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులంటే, ఓటర్ల లెక్కల చొప్పున చూసి నా, వారి కుటుంబ సభ్యులతో కలిపి, సుమారు 10లక్షల మం ది పై పరోక్ష ప్రభావం పడే అవ కాశం ఉంది. మరోసారి టెట్, లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వ హించి, వారికి కూడా డీఎస్సీ రాసే అవకాశాన్ని కల్పిస్తే, ప్రభుత్వానికి చాలా మంచి పేరు వచ్చే అవకాశంఉంది. ప్రభుత్వం సానుకూలంగాస్పందిం చకపోయినా, నిరాశ,నిస్పృహ లలో ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడితే,ప్రభుత్వప్రతిష్టదెబ్బ తినే ప్రమాదం పొంచి ఉంది. మంత్రి నారా లోకేష్ సాను కూ లంగా స్పందించి, మరోసారి టెట్ లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహించి తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావాన్ని, ఇటీ వల టెట్ లో అర్హత సాధించలే ని, నిరుద్యోగఉపాధ్యాయ ఉ ద్యోగార్థులు వ్యక్తంచేస్తున్నారు.

**ఎన్నో ఏళ్లుగా నిరీక్షణ ...:** ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించాలనే లక్ష్యంతో, తమ ప్రాంతాలకు దూరంగా ఉన్న కోచింగ్ సెంటర్ లలో, ఎన్నో ఏళ్లుగా నానా అవస్థలు పడు తున్న, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులు, నవంబర్ 4వ తేది విడుదలైన, 2024 టెట్ ఫలితాలతో, తీవ్ర ఆందో ళనలో మునిగిపోయారు. గత ప్రభుత్వవైఫల్యం వలన, ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేక, ఎప్పుడు వస్తుందో తెలి యక, నరకయాతన అనుభ వించారు. ఈలోగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం, టెట్, ఆ తర్వాత మెగా డీఎస్సీ ప్రకటించడంతో, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉ ద్యోగార్థులలో ఆశలు చిగురించాయి. వయోపరిమితి దాటి పోతున్న నిరుద్యోగ ఉపాధ్యా య ఉద్యోగార్థులు, చావో.., రేవో.., అన్న చందాన, కుటుం బ సభ్యులకు దూరంగా ఉం టూ, కోచింగ్ సెంటర్లకే పరిమి తమై, యుద్ధ సైనికుల్లా, డీఎ స్సీ సాధించేందుకు, అహర్నిశ లు శ్రమిస్తున్నారు. కానీ ఈ లోగా నిర్వహించిన టెట్ లో అర్హత సాధించలేని వారు, అ యోమయంలోనూ, ఆందోళన లోనూ పడిపోయారు. ఒకవేళ టెట్ లో క్వాలిఫై కాకపోతే, ఇక మా జీవితం వృధా యేనా?, తర్వాత డీఎస్సీ ప్రకటించేది ఎప్పుడో.,అప్పటికి మా వయో పరిమితి దాటి పోతుందని, నిరాశ నిస్పృహలలో కూరుకు పోయారు. టెట్ క్వాలిఫై అయి తే, అందులో 20శాతం, మిగిలి న 80శాతం డిఎస్సీలో సాధిం చిన మార్కుల ఆధారంగా ఎం పికయ్యేలా, గతంలో టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహించినట్లుగా, ఈసారి కూడా నిర్వహిస్తే, కొన్ని వేల మంది జీవితాలలో వెలు గు నింపిన ఘనత, మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని, వారు ఆశగా కోరుకుంటూ, లోకేష్ సారూ.., సాయం చేయండి సారూ...,మాకు మీరే దిక్కు..., అంటూ.., వేడుకుం టున్నారు.

**కేవలం టెట్ లో 50.79 శా తం మాత్రమే అర్హత సాధించ దం తోనే సమస్య ..:** ఏపీ టెట్ జూలై2024 పరీక్షకు, 3,68,661 మంది హాజరు కా గా,వారిలో కేవలం 50.79 శా తం మంది అనగా 1,87,256 మాత్రమే, టెట్ క్వాలిఫై అయ్యా రు. అంటే ఇంచుమించు సగం మంది మాత్రమే ఉపాధ్యాయ అర్హత పరీక్ష గట్టెక్కారు. ఒకవేళ టెట్ క్వాలిఫై అయినవారే, డిఎస్సీ రాసేందుకు అర్హులైతే, మిగిలిన సగం మంది పరిస్థితి అంధకార మయంగా మారనుంది. అదే టెట్ కమ్ టిఆర్ టి నిర్వహిస్తే, మరోసారి టెట్ లో, క్వాలిఫై కాని అభ్యర్థులందరికీ కూడా, మరోసారి టెట్ లో క్వాలిఫై అయ్యేందుకు, ప్రయత్నించి అవకాశం ఇచ్చిన ఘనత, కూ టమి ప్రభుత్వంకు జీవితాం తం, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులు రుణపడే అవ కాశం ఉంది. డీఎస్సీ పరీక్ష ఎటూ నిర్వహించాలి కాబట్టి, ఒకేసారి డీఎస్సీ బదులుగా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహిస్తే, పరీక్ష నిర్వహణకు, ప్రభుత్వా నికి ఇబ్బంది అంటూ ఉండదు. అంతేకాక టెట్ క్వాలిఫై కాలేక, నిరాశ, నిస్పృహలలో కూరుకు పోయిన 1,81,405 మంది జీ వితాలలో వెలుగు నింపిన వారవుతారని, మంత్రి లోకేష్ తీసుకునే నిర్ణయంపైనే, తమ జీవితాలు ఆధారపడి ఉన్నా యని, ఆరో తేదీ మంత్రి లోకే ష్ చేయబోయే ప్రకటనపై, ఎంతో ఆశగా నిరీక్షిస్తున్నారు.

**ఆశలన్నీ మంత్రి లోకేష్ పైనే...:** టెట్ క్వాలిఫై అయినా.., కాక పోయినా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇచ్చేలా, లేదా టెట్ కమ్ టి ఆర్ టి పరీక్ష నిర్వహిం చేలా, మంత్రి నారా లోకేష్ నిర్ణ యం తీసుకుంటారని, వయో పరిమితి అయిపోతున్న తరు ణంలో, తమ జీవితాలలో వెలుగులు నింపుతారని, వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులు, లోకేష్ చేయబోయే ప్రకటనపైనే, తమ జీవి తాల భవిష్యత్తు,ఆధారపడి ఉందంటూ, ఆశగా ఎదురు చూస్తున్నారు. ఖచ్చితంగా మంత్రి లోకేష్ తమ గోడు వింటారని తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావా న్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

## డ్రైనేజీ కాలువలో
## కూడిక తీయించి జంగిల్ క్లియరింగ్
## చేయించిన టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

***గత చాలాకాలంగా డ్రైనేజీ పూడిపోయి, దుర్గంధం భరిస్తున్న గ్రామస్తులు.***

***మురికి కాల్వ మరమ్మత్తులతో హర్షం వ్యక్తం చేస్తున్న తాటిచెర్ల గ్రామస్తులు.***

***మండల టిడిపి అధ్యక్షులు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు***

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని గ్రామాలలో గల మురికి కాలువలు పూడిపోవడంతో మురుగునీరు రోడ్ల పైకి ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నది దీనితో ఆ దారులపై రాకపోకలు సాగించే ప్రజలు గ్రామస్తులు తీవ్ర సౌకర్యానికి ఇబ్బందులకు గురవుతున్నారు అయితే అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీల గురించి తెలుసుకున్న కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హస్నాపురం గ్రామ నివాసి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గురువారం టిడిపి కార్యకర్తలు మరికొందరు కూలీలతో డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను తొలగింపజేశారు. అంతేకాక దారులకు ఇరువైపులా పెరిగిన చిల్ల చెట్లను తొలగింప చేశారు. దీనితో ప్రజలకు ఎంతో సౌకర్యం చేకూరినట్లు అయింది డ్రైనేజీలలో కూడిక తీయించడం చిల్ల చెట్ల ను తొలగింప చేయటం కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమాలను దగ్గర ఉండి చేయించిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు పలు గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వ కాలంలో గ్రామాల అభివృద్ధి దిగజారిపోయిందని రోడ్లు మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా మారిందని దీనితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో తాటిచెర్ల పంచాయతీ చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## హైందవ శంఖారావం సన్నాహక
## సమితి ప్రతినిధులు పిలుపు..

**సింగరాయకొండ, పెన్ పవర్ నవంబర్ 7,**

సమాజ సంరక్షణ రక్షణ హిందు దేవాలయాలు ప్రార్థన మందిరాల స్వయం ప్రతి పత్తి సాధన కోసం 2025 సంవత్సరం జనవరి 5 వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకి హైందవ కుటుంబాలు తరలి రావాలని సన్నాహక సమావేశం పిలుపు ఇచ్చింది. గురువారం సింగరాయకొండ రైల్వే స్టేషన్ రోడ్డు లోని రామాలయం లో జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు జిల్లా సన్నాహక సమితి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్నాహక సమితి ప్రతినిధులు విశ్వహిందూ పరిషత్ అనుబంధ సంస్థల ప్రముఖులు అభిమానుల ను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం లో హిందూ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, హిందు సమాజ ఆకాంక్షలను సాధించుకునేందుకు ప్రతి హిందు కుటుంబం సంఘటితం కావాల్సిన తరుణం ఆసన్నమైందని సన్నాహక సమితి ప్రతినిధులు అవగాహన కల్పించారు.ప్రభుత్వాల ద్వారా రాజ్యాంగం లోని 12,25,26 అధికరణాల ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే కాకుండా హిందు విశ్వాసాల పై జరుగుతున్న తీవ్రమైన దాడిని ప్రతి హిందువు ఖండించాలని వారు కోరారు. హిందు దేవాలయాల లో హైందవేతరులను దేవాదాయ ధర్మాదాయ శాఖ సేవకులుగా నియమించి భక్తులు ఇచ్చే కైంకర్యాలను అధికారులు, ధార్మిక మండళ్ల ద్వారా దుర్వినియోగం అవుతూ విశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారని దాని నుండి ఆలయాలు,ధార్మిక విశ్వాసాలు,పవిత్రత లను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి హిందువు పై ఉందని సన్నాహక సమితి ప్రతినిధులు కోరారు.



## వేముల పాడులో కొండచిలువ కలకలం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు మండలం వేములపాడు గ్రామ పొగాకు పొలంలో కొండచిలువ కలకలం రేపింది గురువారం పొగాకు ఆకు కొట్టేందు కూలీలు వెళ్లారు ఆ సమయంలో పొలంలో కొండచిలువ కనిపించడంతో కూలీలు భయకంపితులై పరుగులు తీశారు . పొలం రైతు సమాచారంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం తో అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కొండ చిలువ ను చాకచక్యంగా పట్టుకుని దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో వదిలేశారు. దీంతో ఆప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడిగా పూర్ణకంటి.జేమ్స్ ఎన్నిక



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 7**

మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నిక యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.పాల్ స్పర్జన్ ఆధ్వర్యంలో గురువారం చర్చ్ ఆఫ్ ప్రేయర్ సుందరయ్య కాలనీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. మండల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షునిగా పూర్ణకంటి.జేమ్స్ గారిని మరియు గౌరవ అధ్యక్షులు గా యలకపాటి ఇశ్రాయేలు గారిని దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ సింగా ఏసన్న, ట్రెజరర్ యలకపాటి ప్రేమన్న మరియు యూనియన్ లోని సభ్యులందరు ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జాయింట్ సెక్రటరీ యలకపాటి రాజు, రికార్డు రైటర్ దుండి డేవిడ్ రాజు, సింగా యేసుదానం, పూర్ణకంటి.యాకోబు, మందగిరి చంద్రశేఖర్ మరియు దోర్నాల మండల పాస్టర్స్ మరియు సువార్తికులు పాల్గొనడం జరిగింది.

## శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు ఆకుపాటి



**పెన్ పవర్ పామూరు నవంబర్ 7**

శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని గురువారం ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్న ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య ఆయన తనయుడు ఎంపీటీసీల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ స్వామి వారి సన్నిధిలో పాల్గొన్ని. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో ఆకుపటి రమణయ్య , ఆకుపాటి వెంకటేష్, ను సన్మానించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు ఆలయ నిర్వాహకులు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆకుపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పోరును విజయవంతం చేయాలని కరపత్రం విడుదల సిపిఎం.



**పెన్ పవర్ పామూరు నవంబర్ 8**

15వ తేదీ వరకు ప్రజా సమస్యల పరిష్కానికై ప్రజా పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు కరపత్రం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆమన జరపటంలో విఫలమైందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులమతాలను రెచ్చగొట్టి అన్నదమ్ములుగా ఉన్న ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారని అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలంపై తీవ్రమైన భారం మోపుతున్నారని ఆరోపించారు. పనులు లేక వలసలు వెళుతున్న యువతకు ఉపాధి చూపటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న విధానాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగవన్నారు. మండల ప్రజలు ఈ ప్రజా పోరు కార్యక్రమానికి సహకరించాలని సూచించారు. ఈనెల 15వ తేదీన తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్రం విడుదల కార్యక్రమంలో యాట వీరనారాయణ, సయ్యద్ గౌస్ బాషా, ఎస్కే ఖాదర్బాషా, ఎం రామయ్య, కే శంకర్, ఎస్ కే అల్లా బాక్ష, పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

## పుల్లలచెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇస్సాక్





**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 7**

పుల్లల చెరువు మండల కేంద్రం ఎస్సీ కాలనీలో నవంబర్ 11 తేదీన ఒంగోలులో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశ సదస్సును జయప్రదం చేయాలని పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఒంగోలులో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశ సదస్సు పోస్టర్లను మాదిగ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాట్లాడుతూ దండోరా 30 ఏళ్ల కింద మాదిగల హక్కుల కోసం ఏర్పడిన సంఘమని, ఉమ్మడి రిజర్వేషన్లతో అధిక జనాభా గల మాదిగలు నష్టపోతున్నారని ప్రకాశం జిల్లా ఈదుమూడిలో 14 మందితో పురుడుపోసుకున్న ఈ సంఘమని ఆయన అన్నారు. నేడు భారతదేశ రాజకీయాలను ప్రభావితం చేసేంతలా ఓ మహాశక్తిగా తయారైంది. తరతరాలుగా ఓడిపోతున్న జాతిని గెలిపించడానికి జరుగుతున్న మాదిగ దండోరా పోరాటానికి మూడు దశాబ్దాలు కావస్తుంది. అయినా ఎప్పటికీ నిత్య చైతన్యంతో, రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమం కొత్త పంథాను అందుకుంటూ ఎదుగుతుందే తప్పా... ఎక్కడా తగ్గడం లేదు. ఓ న్యాయమైన డిమాండ్ కోసం మూడు దశాబ్దాలుగా అలుపు లేకుండా కృషి చేస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో మాదిగలను విస్మరిస్తే... ఆ రాజకీయ పార్టీలకు పరాభవం తప్పని పరిస్థితులు నెలకొనేలా ఓ స్పష్టమైన సిద్ధాంతంతో మాదిగ దండోరా ఉద్యమం సాగుతోంది. ఎస్సీల్లో ఉన్న ఉపకులాలను వర్గీకరించి అందులో మెజారిటీగా ఉన్న మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం సాగుతున్నది.

**ఈ ఉద్యమం మూలంగానే...:** మాదిగ దండోరా ఉద్యమం మాదిగ కులాల కేంద్రంగా ప్రారంభమైనప్పటికీ..అనేక మానవీయ ఉద్యమాలకు అండగా నిలిచింది. దీని స్ఫూర్తితో వివిధ సామాజిక ఉద్యమాలు మొదలయ్యాయి. దండోరా ఉద్యమం తెచ్చిన చైతన్యం అనేక ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచింది. అనేక ప్రశ్నలు, పోరాట రూపాలతో ప్రభుత్వాలను దిగివచ్చేలా చేసింది. ఉదాహరణకు వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం చేయాలనే దృక్పథంతో మంద కృష్ణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో చేసిన ఉద్యమ ఫలితమే నేటి ఆరోగ్య శ్రీ పథకం అమలు కావడం. వికలాంగుల కోసం కొట్లాడి.. వారికి పింఛన్ పెంపు చేయాలనే డిమాండ్‌తో జరిగిన ఉద్యమ నినాదంతో ఆనాడు వికలాంగులకు 500ల పింఛన్ పెంచి నేడు అది తెలంగాణలో 4 వేలకు చేరగా... మొన్నటి ఆంధ్రప్రదేశ్ కొత్త ప్రభుత్వం వికలాంగులకు 6 వేలకు పింఛన్ పెంచి అందజేస్తుంది. ఇలా ఒక్కటి రెండు కాదు ఎక్కడ అన్యాయం జరిగినా మొదటగా నినదించే గొంతుకగా దండోరా కృషి చేస్తుంది. అనేక కుల, సామాజిక సంఘాలకు దండోరా ఉద్యమమే ప్రేరణగా చెప్పవచ్చు. ఏ రాజకీయ అండదండలు లేకుండా కేవలం తరతరాలుగా అణచివేతకు గురవుతున్న తమకు సమాజంలో సామాజిక సమానత్వం దక్కాలనే బలమైన ఆకాంక్షే.. నేడు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రుల చేత మాదిగ నినాదాన్ని సమర్థించేలా చేస్తోంది. రాజకీయంగా అణచివేతకు గురవుతున్న మాదిగల పక్షాన బలమైన గొంతుకగా మారి రాజకీయ వాటాకోసం కృషి చేయడంతోనే మాదిగలకు ఆయా రాజకీయ పార్టీలు మద్దతుగా నిలుస్తున్నాయి. ఎక్కడా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా... సామాజిక ఉద్యమాలకు దండోరా అండగా నిలుస్తుంది. ఓ వైపు జాతి ప్రయోజనాల కోసం ఉద్యమిస్తూనే సామాజిక, ఆర్థిక అసమానతల ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తుంది. సామాజిక సమానత్వానికి దూరంగా ఉన్న మాదిగలు, మాదిగ ఉపకులాల వారికి ఎవరి జనాభాకు తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి మాదిగల సుదీర్ఘమైన ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి సమిష్టిగా కదలాల్సిన అవసరం ఉందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబులు మాదిగ, బంక శ్రీను మాదిగ,బడిపాటి లక్ష్మయ్య మాదిగ,లింగంగుంట్ల మరియదాసు మాదిగ,బంక చిన్న వెంకటయ్య మాదిగ,ఆరేవుల ఏసోబు మాదిగ,లింగంగుంట్ల ప్రసాద్ మాదిగ,బడిపాటి టైటాన్ మాదిగ, బడిపాటి ఏసురత్నం మాదిగ,బంక పెద్ద వెంకటయ్య మాదిగ,లింగంగుంట్ల వెంకటేష్ మాదిగ,రావూరి వెంకటయ్య మాదిగ పాల్గొన్నారు.

## భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, సాంప్రదాయ ఉదారవాది, పార్లమెంటేరియన్ మరియు రైతుల నాయకుడు- గోగినేని రంగ నాయకులు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7**

ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఘనంగా ఆచార్య ఎన్జీ రంగా 124 వ జయంతి వేడుకలు ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్జీ రంగా 124వ జయంతి వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ రంగా 1900 సంవత్సరం, నవంబరు 7 వ గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించాడు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రుడైనాడు. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిశాస్త్రములో బి.లిట్ పొంది భారతదేశానికి తిరిగివచ్చిన తర్వాత మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా (1927–1930) పనిచేసారు. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, సాంప్రదాయ ఉదారవాది, పార్లమెంటేరియన్ మరియు రైతుల నాయకుడు, స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు రైతు తత్వశాస్త్ర ప్రతిధ్వని అని, రైతు ఉద్యమానికి ఆయన చేసిన కృషికి పద్మవిభూషణ్ అవార్డును అందుకున్నారని అన్నారు. కళాశాల ఇన్‌చార్జి ఓ ఎస్ ఏ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్లెస్సి సాగర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. వినోద అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ దిలీప్ సేన్, నూకరత్నం, లక్ష్మి లావణ్య, డాక్టర్ ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

# మహిళలు అక్షరాస్యులుగా ఎదగాలి

## మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు




**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 7**

మహిళలు అక్షరాసులుగా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస రావు కోరారు గురువారం నాడు పొదిలి పట్టణంలో నీ వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి వెలుగు ఏపిఎం గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు పూర్తిస్థాయిలో అక్షరాస్యులుగా ఎదిగినప్పుడే సమాజం కూడా ఆశించిన మేరకు అభివృద్ధి సాధిస్తుందన్నారు అందువల్లనే ప్రభుత్వం మహిళలకు అక్షరాస్యత వైపు అడుగులు వేయించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తుందన్నారు వెలుగు ఏపిఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు అయితే ఆమె కుటుంబం మొత్తం విద్యావంతులుగా తయారు అవుతారనేది నగ్న సత్యం అన్నారు అందు వల్లనే మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తలంపుతో ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని చెప్పారు అందులో భాగంగా మొదటి విడతగా అక్కచెరువు అన్నవరం, ఆముదాలపల్లి, కంబాలపాడు, నంది పాలెం పంచాయితీల ను ఎన్నుకొని ఆయా గ్రామాల్లోని మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను నిరక్షరాస్యులైన మహిళలు సద్వినియోగపరుచుకోవాలని ఏపిఎం గోపాలకృష్ణ సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని, వయోజన విద్య సూపర్వైజర్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారుల ఉక్కు పాదం

### ఇరువురి అరెస్టు, మద్యం బాటిళ్లు స్వాధీనం





**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 7**

మద్యం అక్రమ విక్రయాలపై పొదిలి ఎక్సైజ్ పోలీసులు ఉక్కు పాదం మోపారు గురువారం నాడు అక్రమంగా మద్యం విక్రయాలను జరుపుతున్న ఇరువురుని అదుపు లోకి తీసుకున్నారు అలాగే వారి వద్ద నుండి మద్యం సీసాలను కూడా స్వాధీనపరుచుకున్నారు పొదిలి పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న గంగారావు అనే వ్యక్తిని పొదిలి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సైమన్ పట్టుకున్నారు అతని వద్దనుండి ఆరు మద్యం బాటిల్ లను కూడా స్వాధీన పరుచుకున్నారు అదేవిధంగా పొదిలి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని మర్రిపూడి మండలం లోని చిలంకూరు గ్రామ సమీపంలో పి కోటయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తుండగా జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితోపాటు పొదిలి ఎక్సైజ్ పోలీసులు కూడా దాడి జరిపి పట్టుకున్నారు అలాగే కోటయ్య వద్ద నుండి 20 మద్యం సీసాలను కూడా స్వాధీన పరుచుకున్నారు ఆయా సంఘటన ల పై కేసులు నమోదు చేశామని,నిందితులను స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పొదిలి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సైమన్ తెలిపారు.

## జాతీయ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన దినోత్సవం






**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 7**

పుల్లలచెరువు మండలం కొమరోలు,యంద్రపల్లి గ్రామలలో గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాంద్రపల్లి హోమియోపతి డాక్టర్ యాకోబు, కోమరొలు సిహెచ్ఓ శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి గురైన వారు ముందస్తు వైద్యం చేయించుకోవడం వల్ల వ్యాధి నయం కావడం జరుగుతుందని వారు అన్నారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చని ఆయన తెలియజేశారు.గుట్కా, సఫారీ, కైని, మందు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి సంభవిస్తుందని తెలియజేశారు. ఆడవారిలో రొమ్ము క్యాన్సర్ ఇంట్లోనే గుర్తుంచుకోవచ్చని అవగాహన కల్పించారు.ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్షఅని అన్నారు. మంచి ఆహార అలవాట్లు అలవాటు చేసుకోవాలని తద్వారా యాది నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ పులిచెర్ల గురవయ్య, ఏఎన్ఎం,అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజా సమస్యలపై ప్రజాపోరు – సీపీఎం

**కావలి: పెన్ పవర్ నవంబర్ 7**

సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి నుండి పట్టణంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలిపారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వారం రోజుల వరకు కావలి పట్టణంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెరిగిన నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు తగ్గించాలని, ఉచిత ఇసుకను అమలు చేయాలని పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇంకా అనేక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. చివరి రోజు 14వ తేదీన ప్రజలను సమీకరించి ఆందోళన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, జి. మధుసూదన రావు, బి.కృష్ణయ్య, వి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే

# కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది





**:దీపం పథకం పేరుతో ఇంటిని చీకట్లతో నింపుతున్న రాష్ట్ర ఎన్డీఏ కూటమి**

**:డిసిసి అధ్యక్షులు షేక్ సైదా**

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నవంబర్ 7**

రాష్ట్రంలో పెంచిన విద్యుత్తు ధరలను తగ్గించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు చార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచడంపై కిరోసిన్ లాంతర్లతో ప్లే కార్డులతో వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, పలు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రంగాల నాయకులు పాల్గొన్న ఈ నిరసనలో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రజల కోసం నిలబడాలని ప్రతిజ్ఞ చేశారు.

నాయకులు తమ ప్రసంగాల్లో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, పెంచిన ఛార్జీలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికే పెరిగిన ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంధన సర్దుబాటు, విద్యుత్ కొనుగోలు ఛార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలపై మరింత భారాన్ని మోపుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఇంధన ఛార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం సరికాదు. ఇది సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. విద్యుత్ ధరలు పెరగడం వలన వినియోగదారులకు అధిక భారంగా మారుతోంది అని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో 2862 కోట్లు రాయితీ చూపించి విద్యుత్ ఛార్జీల పేరుతో కేవలం ఐదు నెలల కాలంలో 18 వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి దోపిడీ చేయడం సమంజసం కాదు. అధికారంలో కి వస్తే ఎన్డీఏ ప్రభుత్వం 35 శాతం విద్యుత్ ఛార్జీలు



తగ్గిస్తామని మాట తప్పి ప్రజల మీద ట్రూ అప్ చార్జీల పేరుతో ఆర్థిక భారం మోపడం సమంజసం కాదు విద్యుత్ ఛార్జింగ్ తగ్గించకపోతే కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని ఎన్డీఏ ప్రభుత్వానికి సైదా హెచ్చరించారు. ఏపీ రాష్ట్ర అసంఘటిత కార్మికులు ఉద్యోగులు కాంగ్రెస్ చైర్మన్ కైపు వెంకట కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఇప్పటికే కరోనా కాలంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఆదాయం కోల్పోయారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదలపై భారం వేస్తోంది. ప్రజల సంక్షేమం కోసం విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము" అని అన్నారు.

డాక్టర్ చిలక అనిల్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలు ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ ఛార్జీలను ఇంధన సర్దుబాటు పేరుతో పెంచడం వారి ఆర్థిక భారం మరింత పెంచుతుంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి అని అన్నారు. ఆయన విద్యుత్ ఛార్జీల పెంపు పేదలు, రైతులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందన్నారు.

ఒంగోలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ నాగ లక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగడం అనేది ప్రభుత్వంపై ప్రజలు కోపంతో ఉన్న కారణం. ఈ నిర్ణయం వల్ల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. మధ్యతరగతి పేద కుటుంబాలు తల్లడిల్లే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం దీనిపై పున:సమీక్షించుకుని పెరిగిన ఛార్జీలను వెంటనే తగ్గించాలి అని డిమాండ్ చేశారు.

ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త బీఆర్ గౌస్ మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీల పెంపు, ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి చిహ్నం. ప్రజలు ఎప్పటికప్పుడు ఇబ్బందులు పడుతుండగా, మరింత భారం మోపడం ప్రభుత్వ తీరుకు తగదని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఛార్జీల పెంపు రైతులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. రైతులు ఆర్థికంగా కుంగిపోతున్న ఈ సమయంలో ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచడం అన్యాయం. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు మాట్లాడుతూ, ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం పని చేయాల్సిన ప్రభుత్వం, ఇంధన చార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతుంది. దీనివల్ల రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ, వారి సమస్యలకు పరిష్కారం చూపించేందుకు ముందుకు వస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున్ రావు జిల్లా,ఎన్టీయూసీ అధ్యక్షులు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రిహానా భాను , తెలగపూడి బుజ్జి బొడ్డు సతీష్ నారు తిరుమల నాయుడు ,సుధీర్ ,ఎస్కే రసూల్ , గిడియాన్ ,గొరంట్ల కోటేశ్వరరావు , ముల్లా జిలాని, నిశనం ఇమ్మానియేల్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి ఎల్ఓసి అందజేత



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

మండలంలోని బలిజిపాలెం గ్రామానికి చెందిన దారా కళ్యాణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లగా వారు ఆపరేషన్ చేయాలని సూచించారు.గ్రామస్తులు, స్థానిక నాయకుల ద్వారా దారా కళ్యాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిశారు. తక్షణం ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా ముందుగా ఆపరేషన్ చేయించుకొనుటకు 2 లక్షల రూపాయలకు అనుమతికి మంజూరు పంపించారు. గురువారం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దారా కళ్యాణి కి కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన (ఎల్ ఓ సి) ను అందజేశారు. సందర్భంగా దారా కళ్యాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజిపాలెం పార్టీ నాయకులు ఏకాంబరం వెంకటరావు, సాధు వేణు పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఈవోగా జానకిరామ్ బాధ్యతలు స్వీకరణ

**అభినందనలు తెలిపిన యుటిఎఫ్ నాయకులు**





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

కందుకూరు డిప్యూటీ డీఈవో గా జానకిరామ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కందుకూరు డివిజన్ యుటిఎఫ్ నాయకులు కందుకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామా కొండపు నాయుడు, చిత్తారు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, మాచవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రెపాటి మాల్యాద్రి, కృష్ణారెడ్డి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.

## బ్రహ్మానందంకు బుర్రా పరామర్శ



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

అనారోగ్యం కారణంగా ఇంటి దగ్గరే ఉంటున్న వైఎస్ఆర్సిపి నాయకులు జనార్ధన్ స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం ని మాజీ శాసనసభ్యులు కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం పరామర్శించారు. త్వరగా కోలుకొని క్షేమంగా ఉండాలని బుర్రా కోరారు. బుర్ర పెంట వైసిపి నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రహీం తదితరులు ఉన్నారు.

## రీ సర్వేపై గ్రామసభ

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 7**

రీ సర్వే లో భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ పరిష్కార మార్గాలపై రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శి సుధాకర్, వీఆర్వో బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావుల రవి, తోకలు చెంచయ్య, తోకల మాల్యాద్రి, ఈదర వెంకటేశ్వర్లు, తోకల కోటేశ్వరరావు, తోకల సుబ్రహ్మణ్యం, పొడపాటి మాధవరావు, చెన్నారెడ్డి సురేష్, చెన్నారెడ్డి గాంధీ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.




## మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**మెడికల్ ఆఫీసర్ మారుతీరావు.**

**పీ. హెచ్.సీలో అందుబాటులో అన్నీ పరీక్షలు.**





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 07:**

ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు ఆరోగ్యంతో పాటు, ఇంటి పరిసరాల పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు అనుమానం వుంటే మీ సమీప వైద్య సిబ్బందికి గానీ, ఆరోగ్య కేంద్రాన్ని గానీ వెంటనే సంప్రదించాలని డాక్టర్ మారుతీరావు తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.మారుతీరావు ఆధ్వర్యంలో అడవిరాజుపాలెం గ్రామంలో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపు నందు పేషేంట్లను పరీక్షించి అవసరమైన వారికి మందులను అందజేశారు. డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ ప్రతీ గృహమును సందర్శించి జ్వరములు గురించి ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పీలు సర్వే కార్యక్రమంను నిర్వహించడం జరిగినదన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఎలాంటి జ్వరములు వచ్చిన యడల , మరియు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పీ.హెచ్.సీ వైద్యాధికారికి, వైద్య సిబ్బందికి తెలియ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినదన్నారు. అంతేకాకుండా గ్రామంలో శానిటేషన్ పరిస్థితుల గురించి పంచాయతీ సిబ్బందితో చర్చించి , జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి తెలియపరచడం జరిగినదని డాక్టర్ మారుతీరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, ఏ.ఎన్.ఎం అరుణ, ఎం.ఎల్.హెచ్.పీ శ్రీలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సుల్తాన్, ఆశా కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన నారా బ్రాహ్మణి





**కుప్పం పెన్ పవర్, నవంబర్ 7:**

శాంతిపురం మండలం శివపురం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన నారా బ్రాహ్మణి ని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం , సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్,తెలుగుదేశం పార్టీ సలహాదారులు నరేష్ ఆచారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణం చేపడుతున్న ఎల్.ఎన్.టి ప్రతినిధులను ఆమె కోరారు.

## మర్యాదపూర్వకంగా డిఎస్పీని కలిసిన బుర్రా

**కందుకూరు పెన్ పవర్, నవంబర్7**

నూతనంగా కందుకూరు డివిజన్ కు డివైఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం ని గురువారం ఆయన కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కందుకూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై విన్నవించి పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలోని సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదు చేస్తున్న కేసులను పరిశీలించి వారిపై అక్రమ కేసులు నమోదు చేయకుండా తగిన చర్యలు,జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించేటప్పుడు అతివేగం తోటి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఈ మధ్యకాలంలో గుండ్లపాలెం ఎస్సీ కాలనీలో అతివేగంగా వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ఒకతని తొక్కించటం ద్వారా కాలు విరిగిన సంఘటన కూడా జరిగి ఉన్నది. ఇసుక తరలించేటప్పుడు వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో పర్మినెంట్ రేషన్ షాప్ డీలర్లను పోలీసుల ద్వారా ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను కూడా సరైన విధానంలో లేవని వాటిని కూడా పరిశీలించి రేషన్ షాపు పర్మినెంటు డీలర్ల మీద ఒత్తిడి లేకుండా చూడాలని డీఎస్పీ కి విజ్ఞప్తి చేయడం జరిగినది. డివైఎస్పీ సానుకూలంగా స్పందించి తగిన




చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా డివైఎస్పీని కలిసిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, నాయకులు గణేష గంగిరెడ్డి, న్యాయవాది ముప్పవరపు కిషోర్, వైఎస్ఆర్సిపి నాయకులు చీమల వెంకటరాజా, రేణమాల అయ్యన్న, దగ్గుమాటి కోటయ్య, షేక్ రహీం, షేక్ బికారి, గోగినేని రామాంజనేయులు,షేక్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ ఇమామ్ ను సత్కరించిన ఫ్రెండ్స్ సభ్యులు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7:**

బాపట్ల పురపాలక సంఘంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఇమామ్ 1500 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. గుంటూరులో జరిగిన సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ 1500 మీటర్ల పరుగు పోటీలలో రాష్ట్రంలో మొదటి స్థానం పొంది ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్ కు అరత సాధించిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ఇమామ్ ను ఘనంగా ఆర్గనైజేషన్ సభ్యులు సత్కరించి త్వరలో అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో కూడా మొదటి స్థానం సాధించి బాపట్ల ప్రగతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే విధంగా కృషి చేయాలని కోరారు.

## అందరికీ క్యాన్సర్ పరీక్షలు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7:**

అందరికీ క్యాన్సర్ పరీక్షలు కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి విద్యార్థులు ఉద్దేశించి ఉద్దేశించి పలు సూచనలు చేశారు ఎప్పటికప్పుడు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని.. ద్వారా విద్యార్థులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ మరియు పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ పిఎస్కే కాలేజీ ఆఫ్ నర్సింగ్ (బిఎస్సి) అండ్ ఆదేశాల సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ (జి ఎన్ ఎం) విద్యార్థినులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగవరం పి.హెచ్.సీ.లో రెండవ రోజు కూడా సాధారణ ప్రసవం



**పలమనేరు నవంబరు 07,(పెన్ పవర్)**

గంగవరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యులు లహరి ఆధ్వర్యంలో కలగటూరు గ్రామానికి చెందిన రోహిణి సాధారణ కాన్పులో ఆడ బిడ్డకు జన్మనిచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. కాగా బుధవారం కూడా ఇదేవిధంగా మరో మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈమేరకు వైద్యులు లహరి మాట్లాడుతూ.. మదనపల్లెకు చెందిన గర్భవతి స్వాతి ఓ శుభ కార్యక్రమంలో పాల్గొనడానికి మండలంలోని మేలుమాయి పంచాయతీ గుండ్లపల్లె గ్రామానికి వచ్చింది. అయితే ఉన్నట్టుండి ఆమెకు పురిటి నొప్పులు రావడంతో గ్రామానికి చెందిన ఏ.ఎన్.ఎమ్ సహాయం తో పి.హెచ్.సి కి తీసుకొని రాగా సాధారణ కాన్పులోనే మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. అనంతరం ప్రధాన వైద్యులు శ్రీనివాసులు తల్లీ బిడ్డలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి,ఒకరోజు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తరువాత తల్లీ బిడ్డా ఎక్స్ప్రెస్ లో ఇంటికి పంపుతామని అన్నారు.అలాగే తల్లీబిడ్డలకు ప్రత్యేక వైద్యంతో బాటు బిడ్డకు జనన ధృవీకరణ పత్రం కూడా ఇస్తామని ఆయన అన్నారు. ఇందులో ఆసుపత్రి సిబ్బందితో బాటు హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ పాల్గొన్నారు.

## ఆర్చరీ క్రీడల్లో విజయం

**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 7**

పార్వతీపురం లో జరిగిన 68 వ ఆర్చరి టోర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ ఎస్సీఎఫ్ అకాడమీ ఆర్చరీ టోర్నమెంట్ 03:11:24: నుండి 05:11:24 వరకు మన్యం జిల్లా పార్వతీపురం లొ జరిగినది. ఈ టోర్నమెంట్ లో అండర్-14 గర్ల్స్ విభాగంలో ఒంగోలు జిల్లా జైలు వర్డర్ కొప్పోలు నాగరాజు కుమార్తె అభిలాష విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ జట్టు కీ సెలెక్ట్ అయ్యింది. 18.11.2024 నుండీ 21.11.2024 గుజరాత్ లొ జరిగే నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొని మన ఆంధ్రప్రదేశ్ కి మెడల్ తీసుకు రావాలని జైలు పర్యవేక్షణాధికారి పి.వరుణా రెడ్డి.అభిలాషని అభినంధించారు.



# క్యాన్సర్ వ్యాధిని పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి








**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7**

క్యాన్సర్ వ్యాధి భారిన పడకుండా ప్రజలు తమ ఆహార అలవాట్లు మార్చుకుని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా బాపట్ల పట్టణం మున్సిపల్ హై స్కూల్ వద్ద నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితం, మెరుగైన జీవనంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం రాష్ట్రం, జిల్లాలలోని అన్ని గ్రామాలలో సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ప్రజల జీవనం ద్వారా బీపీ, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ తదితరమైన జబ్బులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసిన తదుపరి వారి ప్రొఫైల్ ని రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్ చేయనుందన్నారు. వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధులు నివారించడం, తమ అలవాట్ల ద్వారా ప్రజలకువచ్చే వ్యాధులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. క్యాన్సర్ వంటి జబ్బుల నుంచి ప్రజలను కాపాడటానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు శారీరక శ్రమ క్రమం తప్పకుండా చూసుకోవాలన్నారు. ఇంటింటా సర్వే ద్వారా ప్రజలకు వైద్య సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాధులతో బాధపడుతున్న వారందరినీ గుర్తించే సర్వే ప్రక్రియపై సర్వే బృందానికి, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రజలలో మార్పు వస్తే ఇలాంటి రోగాలు గుర్తించి అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు, ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే క్యాన్సర్ సంబంధించిన రక్త పరీక్షలు

### కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సృజన







**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 7**

క్యాన్సర్ కు సంబంధించిన రక్త పరీక్షలు ఈనెల 14వ తేదీ నుండి ఇంటి వద్దనే ఐదు రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన తెలిపారు. గురువారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలనుండి పురవీదుల్లో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ క్యాన్సర్ కు సంబంధించిన రక్త పరీక్షలైన డయాబెటిక్, హైపర్ టెన్షన్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ కు,సంబంధించిన రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని కనుక కనిగిరి పట్టణ ప్రజలం దరూ ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న ఐదు రకాల క్యాన్సర్ రక్త పరీక్షలు సద్వినియోగం తెలిపారు. కార్యక్రమంలో డా. ప్రియర్షనందా, డా. ఫణి కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీల క్రీడా దుస్తులకు శ్రీకాంత్ కోంద్రు చేయూత



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7:**

ఈ నెల 14 నుంచి గుంటూరు జిల్లా ఉప్పలపాడు లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్ కు బాపట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థినీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జోనల్ స్పోర్ట్స్ మీట్ లో జరగనున్న వివిధ క్రీడా పోటీలకు బాపట్ల గురుకులం నుంచి 40 మంది విద్యార్థినీలు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దాతృత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ కోంద్రు విద్యార్థినీల క్రీడా దుస్తులకు సరిపడ నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కోంద్రు మాట్లాడుతూ గురుకులం విద్యార్థినీలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉజ్వల భవిష్యత్తుకు చేరుకో వాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని పతకాలతో బాపట్ల స్థానాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. క్రీడా దుస్తు లకు సహకారం కావాలని అడిగిన వెంటనే చేయూతనిచ్చిన శ్రీకాంత్ కోంద్రుకు గురుకులం అధ్యాపక సిబ్బంది విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేకల బిజిలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తులో చిత్తు కావద్దు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7**

డ్రగ్స్ రహిత జీవితాలను విద్యార్థులు కొనసాగించాలని బాపట్ల రూరల్ సి.ఐ గంగాధర్ అన్నారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద విద్యార్థులకు మాధక ద్రవ్యల పట్ల అవగాహన సదస్సును కార్యక్రమని బాపట్ల రూరల్ పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పాళనేని శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి జీవితం లొ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముప్పాళనేని శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల రూరల్ సి. ఐ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల డ్రగ్స్ బారిన పడితే అట్టివారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి. హాస్టల్స్ లో ఉండే విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలి, ఎటువంటి పరిస్థితుల్లో కూడా డ్రగ్స్ జోలికి వెళ్ళకూడదు అని అన్నారు. డ్రగ్స్ తీసుకున్న, వాటిని విక్రాయించిన,వారి జీవితాలు అంధకారంలో లోకి వెళ్లిపోతాయి. తల్లిదండ్రుల కలలను విద్యార్థులు నెరవేర్చాలే తప్ప డ్రగ్స్ కు ఎడిట్ అయి జీవితాలను చిన్న వయసులో కోల్పోకూడదు అని పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకునే సమయంలో మొదట్లో బానే ఉంటది.కానీ ముందు ముందు రోజులో ఆరోగ్యం పూర్తిగా క్షీణించిపోతుంది. మీ పక్కన వ్యక్తులు ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే వెంటనే వచ్చి పోలీస్ స్టేషన్లో విద్యార్థులు సమాచారం అందించండి.

# క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి




**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 7**

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి,వ్యాధి నివారణకై తగు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ప్రపంచ కాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతులమీదగా అవగాహన దినోత్సవ ర్యాలీని ప్రకాశం భవనం నుండి ప్రారంభించారు.కాన్సర్ పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ కాన్సర్ బారిన పడకుండా ముందుగా ఇంటివద్దనే స్క్రనింగ్ పరీక్షలు నిర్వహించి కాన్సర్ నుండి రక్షణ పొందవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించారు.నోటి కాన్సర్ రొమ్ము కాన్సర్,గర్భాశయ ముఖద్వారా కాన్సర్ రాకుండా 18 సంవత్సరములు దాటినా స్త్రీ పురుషులు అందరు కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండ చేసుకొవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి తెలిపారు.కాన్సర్ పరీక్షలనుచేసుకున్నందువలన కాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం ద్వారా కాన్సర్ ను నివారించవచ్చునని కలెక్టర్ తెలిపినారు.ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఈ స్క్రీనింగ్ పరీక్షల కొరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో పనిచేయు సిబ్బంది అందరికి స్క్రీనింగ్ టెస్టులపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగినదన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా డి . సురేష్ కుమార్ మాట్లాడుతూ నోటి కాన్సర్, సాధారణ కాన్సర్,బ్రెస్ట్ కాన్సర్, నివారణపై ఈ నెల 14 వ తేదీ నుండి జరుగు ఇంటింటి సర్వే నందు18 సంవత్సరములు దాటిన స్త్రీ పురుషులు అందరు కాన్సర్ స్క్రనింగ్ పరీక్షలు తప్పకుండ చేసుకొనెలా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా డి సురేష్ కుమార్, యన్ సీడీ నోడల్ అధికారి డా జి.భగీరధి ఒంగోలు మెడికల్ కాలేజీ ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫసర్ డా తిరుమలరావు హెల్ప్ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్బి వి సాగర్ , ఫ్లోరోసిస్ ప్రాజెక్ట్ అధికారి డా అనిల్ కుమార్, డెమో ఇంచార్జ్ శ్రీనివాసులు,సరోజినీ,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, సచివాలయం ఏఎన్ఎం,అశా వర్కర్లు,ఎన్జీవో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నూతన సబ్ స్టేషన్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల, కలెక్టర్ తమీమ్ అన్సారియా





**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 7**

కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల గ్రామ పరిధిలో 132 కె.వి సబ్ స్టేషన్ ను గురువారం శంకుస్థాపన చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి , జిల్లా కలెక్టర్ అన్సారియా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ...132 కె.వి సామర్థ్యం గల విద్యుత్ సబ్ స్టేషన్ తో కొనకనమిట్ల మండలంతో పాటు చుట్టు పక్కల నాలుగు మండలాలలోని 3.25 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి పొందుతారని, రూ.33 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టామని ఈ ప్రాజెక్టుతో రైతులకు, గృహ వినియోగదారులకు ముఖ్యంగా మేలు చేకూరుతుందని విద్యుత్ పరంగా ఎటువంటి సమస్యలు లేకుండా సరఫరా చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ సంచాలకులు, విద్యుత్ అధికారులు, కొనకనమిట్ల మండలం టీడీపీ నాయకులు, పొదిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరం సభ్యులు లేక గంటకు పైగా ఆలస్యంగా ప్రారంభమైన సాధారణ సర్వసభ్య సమావేశం

మృతిచెందిన జడ్పీటీసీ, పొట్లూరు సెక్రటరీకి సంతాపం తెలిపిన సమావేశం

చేవూరులో నూతన సబ్ స్టేషన్ మంజూరు:ఏఈ(విద్యుత్) -నామ మాత్రంగా సాగిన మండల సమావేశం

చేవూరు ఎస్.సీ కాలనీలో అంగన్వాడీ సెంటర్ ఏర్పాటుకు సర్పంచ్ విన్నపం

అంగన్వాడీ ఖాళీల పూర్తి సమాచారాన్ని ఎమ్మెల్యేకు తెలుపాలని సూపర్వైజర్ కు ఎంపీడీఓ సూచన









**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 07:**

పూర్తిస్థాయి కోరం సభ్యులు లేక సాధారణ సర్వ సభ్య సమావేశం గంటకు పైగా ఆలస్యంగా ప్రారంభం అయినది. ఈ సమావేశం జరుగుతుందా, రద్దు అవుతుందా అన్న సందేశంలో ఉన్న సమయంలో కోరంకు అవసరమైన సభ్యులు రావడంతో కొంత ఆలస్యంగా ప్రారంభం ఆయినది. దీనితో ఎంపీడీఓ ఈ సమావేశాన్ని ప్రారంభించారు. మండలస్థాయి సాధారణ సర్వ సభ్య సమావేశము మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన, మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగినది. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని ఎంపీపీ తొలుత వివరించగా మండలస్థాయి సమావేశం ప్రారంభం అయినది. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన జడ్పీటీసీ సభ్యులు కోర్సిపాటి బాపిరెడ్డి, పొట్లూరు సెక్రటరీ ప్రసాద్ లకు సాధారణ సర్వసభ్య సమావేశం సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించింది. తదనంతరం సమస్యల పరిష్కారం పై, ఆయా శాఖలలో ఇప్పటివరకు జరిగిన పనులపై, ఆ శాఖల ద్వారా అందుతున్న రాయితీలపై వివిధ శాఖల అధికారులు ప్రసంగించారు. తొలుత వ్యవసాయ శాఖపై మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ప్రసంగించి తమ శాఖకు చెందిన పూర్తి సమాచారాన్ని సమావేశం ముందు వివరించారు. తమ శాఖకు సంబంధించిన సిబ్బందిని అదనపు పనులకు కేటాయించడం వలన వ్యవసాయ శాఖ సంబంధించి కొన్ని పనులకు ఆటంకం ఏర్పడుతుందని కావున అధనపు పనులు కేటాయించవద్దని ఎంపీడీవోకు ఏవో విన్నవించారు. మెడికల్ ఆఫీసర్ మారుతీ రావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మండల పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నందున వైద్య సిబ్బందితో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తూ, ఇంటింటికి క్లోరిన్ మాత్రలను అందజేస్తూ, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మన పీ.హెచ్.సీ నందు నాన్యమైన వైద్య పరీక్షలతో పాటు, అన్ని రకాల రక్త మరియు వివిధ రకాల పరీక్షలకు, సంబంధించి పూర్తి సామగ్రి అందుబాటులో ఉన్నదని దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యధిక ఫిర్యాదులు విద్యుత్ శాఖపై రాగా ఏఈ శ్రీనివాసరావు దానికి సంబంధించి పూర్తి వివరణలను అందిస్తూ, ఆ శాఖకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలిపారు. చేవూరులో నూతన 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయినదని, ఇప్పటికే దీనికి సంబంధించి పూర్తి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని విద్యుత్ ఏఈ తెలిపారు. చేవూరు సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేవూరు ఎస్సీ కాలనీ నందు 200 కుటుంబాలు ఉండగా అక్కడ అంగన్వాడి కేంద్రం లేక చిన్నారులు ప్రధాన రహదారిని దాటుకుంటూ వేరొక చోటికి పోతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఎస్సీ కాలనీ నందు అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షులకు తెలిపారు. తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ తమ రెవెన్యూ శాఖకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలిపి ప్రస్తుతం రెవెన్యూ గ్రామసభలు జరుగుతున్నాయని, రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్నవారు తమ సమస్యలను గ్రామసభ ద్వారా దరఖాస్తు చేసుకొన పరిష్కరించుకోగలరని తెలిపారు. గుడ్లూరు ఎంపీటీసీ చెన్నారెడ్డి వరమ్మ తన పరిధిలో ఉన్న పలు విద్యుత్ సమస్యలను , వీధిలైట్ల సమస్యల గురించి వివరించారు. ఏపీఎం ఎం.చిన్నబాబు మాట్లాడుతూ గుడ్లూరులో ముగ్గురు సీసీలు ఉండవలసి ఉండగా, ప్రస్తుతం ఒకరు మాత్రమే ఉన్నారని ఈ సమస్యపై ఇప్పటికే పీడీకి తెలుపడంతో, రెండు లేక మూడు రోజుల్లో ఇద్దరు సీసీలను పంపేందుకు చర్యలు చేపడతానని తెలిపారన్నారు. అందరి సహకారంతో మా శాఖను ప్రధమ స్థానంలో నింపేందుకు పూర్తిస్థాయి చర్యలు చేపడతానని అన్నారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో మంజూరు అయిన రోడ్ల నిర్మాణ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా , త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. వీటిపై ఇప్పటికే ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టియున్నారని అన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పోస్టుల ఖాళీలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని, సీడీపీఓ ద్వారా ఎమ్మెల్యేకు అందజేయాలని ఎంపీడీఓ సూపర్వైజర్ నీలాంబరంకు సూచించారు. మొత్తం మీద మండలస్థాయి సాధారణ సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు డుమ్మా కొట్టగా, మరికొన్ని శాఖలకు సంబంధించి మండల స్థాయి అధికారులు రాకుండా వారి కిందిస్థాయి సిబ్బందిని పంపించడం, మరికొంత సమయపాలన లోపించడంతో ఈ సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏవో వసుంధర, ఎంపీటీసీలు, సర్పంచులు, సెక్రటరీలు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం,పత్తికొండ పి.హెచ్.సీ.లలో నేషనల్ క్యాన్సర్ డే పై అవగాహన ర్యాలీ





**పలమనేరు నవంబరు 07 (పెన్ పవర్)**

నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా గంగవరం మండలంలోని గంగవరం,పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ప్రధాన వైద్యులు శ్రీనివాసులు మల్లికార్జునరెడ్డి ల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం 18సంవత్సరాలు పూర్తి అయిన ప్రతిఒక్కరికీ అన్ని గ్రామ సచివాల యాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. చుట్టా,బీడీ, సిగరెట్,తంబాకు వాడకం వలన క్యాన్సర్ వ్యాధి రావచ్చునని,కావున వీటికి ప్రజలు దూరంగా ఉండాలన్నారు.అలాగే జంక్ ఫుడ్ లకు కూడా దూరంగా ఉండి మంచి ఆహారపు అలవాట్లు చేసుకొంటే క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు నన్నారు.ముందస్తు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ నవంబరు 14వ తేదీ నుండీ సచివాలయాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.అనంతరం పత్తికొండ,గంగవరం గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో సి.హెచ్.ఓ లు,ఏ.ఎన్.ఎమ్.ఆశా లతో పాటు హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు నియోజకవర్గము ఎమ్.వి.ఆర్.డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

*50 విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక*



**పలమనేరు నవంబరు 07,(పెన్ పవర్):**

నియోజకవర్గ పరిధి గంగవరం మండల కేంద్రంలోని ఎమ్.వి.ఆర్.డిగ్రీ కళాశాల ప్రాంగణ ఎంపికలో 50మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీ నందు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఎమ్.వి.ఆర్.రెడ్డి తెలిపారు. బుధవారం ఫస్ట్ సోర్స్ మల్టీనేషనల్ కంపెనీ నిర్వహించిన ముఖాముఖిలో ఎంపికైన ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి 2లక్షల 75వేల రూపాయలు ప్యాకేజీ కింద అందుతుందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## నారాయణ స్కూల్ విద్యార్థుల నిజాయితీ



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు తమ నిజాయితీని నిరూపించుకున్నారు నారాయణ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న రామ్ తేజు, వెంకట చరణ్ లు గురువారం నాడు స్కూల్ విడిచిన అనంతరం ఇంటికి వెళుతుండగా దారిలో వారికి ఒక సెల్ ఫోన్ దొరికింది. దొరికిన సెల్ ఫోను నిజాయితీగా సమీపంలో ఉన్న పోలీసులకు అప్పచెప్పి తమ నీతి నిజాయితీలను నిరూపించుకొన్నారు పోలీసులు విద్యార్థులను అభినందించారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న వాళ్లు పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ ఆధారాలు చూకి సెల్ ఫోన్ తీసుకొనివెళ్లాలని కోరారు.

## సూరె వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 7**

గిద్దలూరు పట్టణంలోని సంజీవరెడ్డి నగర్ లోని రిషిత అపార్ట్మెంట్ లో సూరె మురళీధర్ రెడ్డి కుమార్తె ఉమాప్రియా, గంగా ప్రకాష్ రెడ్డి లకు జరగనున్న వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనారోగ్యం ఏర్పడితే వెంటనే ఆరోగ్య ఉప కేంద్రాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాలి.


చికిత్స పొందడంలో జాప్యం జరిగితే వ్యాధి తీవ్రత అధికమవుతుంది.

దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధులకు మందులు సమృద్ధిగా ఉన్నాయి.

గర్భవతులు కాన్పులను ప్రభుత్వ వైద్యశాలల్లోనే చేయించుకోవాలి.


ఆస్మా రోగులు చలికాలంలో జాగ్రత్తలు పాటించాలి



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 7**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని రజాత్ భాను తెలిపారు. బుధవారం పెన్ పవర్ ప్రతినిధి రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్యాన్ని సందర్శించిన సందర్భంగా డాక్టర్ రజిత భాను మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాతావరణ మార్పుల కారణంగా అధికంగా వైరల్ జ్వరాలు ,జలుబు, దగ్గు, ఆయాసం లాంటి వ్యాధులు సంభవిస్తాయన్నారు. చలికాలం ప్రారంభం కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని అంతేకాక రాత్రి వేళల్లో, ఉదయం వేళల్లో మంచు కురుస్తూ ఉంటుందని అందువల్ల ముఖ్యంగా ఆస్మా రోగులు తగు జాగ్రత్త తీసుకోవాలని ఆమె కోరారు. వేడి ఆహార పదార్థాలు తీసుకుంటూ వెచ్చని వాతావరణం లో ఉండాలన్నారు .అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయని అందువల్ల ప్రజలు అనారోగ్యానికి గురైన వెంటనే జాప్యం చేయకుండా ఆరోగ్య ఉప కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలని ఆమె కోరారు. ఆరోగ్య సేవలు పొందడంలో జాప్యం జరిగితే వ్యాధి తీవ్రత అధికమవుతుందని ఆమె హెచ్చరించారు. రాజుపాలెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధులకు మందులు సమృద్ధిగా ఉన్నాయని కుక్క కాటు విష కీటకాల బారిన పడిన రోగులకు అవసరమైన మందులు కూడా ఉన్నాయని ఆమె చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీపీ, షుగర్, హెచ్ బి , అన్ని రకాల రక్త పరీక్షల సౌకర్యం ఉన్నదని, అందువల్ల రోగులు అనవసరంగా ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని ఆమె కోరారు. గర్భిణీలకు ప్రతివారం పరీక్షలు నిర్వహించి తమ సూచనలు సలహాలు ఇస్తున్నామని, అంతేకాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు కూడా చేస్తున్నట్లుగా ఆ వివరించారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు చేయించుకున్న మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలతో పాటు పారితోషకం కూడా అందిస్తున్నదని ,అందువల్ల కాన్పుల కొరకు ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి అనవసరంగా ఆర్థిక ఇబ్బందులకు, వ్యయ ప్రయాసలకు గురికా వద్దని అనుసూచించారు, తమ ప్రాథమిక గారికి కేంద్రానికి రోజుకు సగటున 60 నుంచి 70 మంది రోగులు వస్తున్నారని వారికి అన్ని రకాల పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తున్నట్లుగా ఆమె చెప్పారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత లేదని, ఇద్దరు వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు ,ఏఎన్ఎంలు, ఫార్మసిస్ట్ ,ల్యాబ్ టెక్నీషియన్ తోపాటు సిబ్బంది సంపూర్ణంగా ఉన్నారని ,తాను తరచుగా ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేస్తూ సి.హెచ్.ఓ,ఏఎన్ఎమ్ ,ఆశా కార్యకర్తలకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నట్లుగా ఆమె వివరించారు. వాతావరణం చల్లగా ఉన్నందువల్ల దోమల బెడద అధికంగా ఉంటుందని ,దోమల కారణంగా మలేరియా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని అందువల్ల ప్రజలు దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంతేకాక ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,ఇళ్ల బయట నిరుపయోగంగా ఉంటున్న తొట్లు, పగిలిపోయిన కుండలు, నిరుపయోగంగా ఉంటున్న టైర్లు, తాగి విసిరి వేసిన కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , నీరు నిల్వ ఉన్న వాటిల్లో దోమలు ఉత్పత్తి అవుతాయని ,అందువల్ల ఆరు బయట ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. రాత్రి వేళల్లో దోమతెరలు ఉపయోగించడం శ్రేయస్కరమని డాక్టర్ అజిత్ భాను కోరారు .ఆ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ మెడికల్ ఆఫీసర్ మీర్జా హసీనా ఆరా తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం









**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 7**

జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలని వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ రవికిరణ్ డాక్టర్ మల్లికార్జున రావు డాక్టర్ ఉమిర తెలిపారు. ఆరోగ్య అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న 30 సంవత్సరాలు దాటిన మహిళల్లో గర్భాశయ , రొమ్ము క్యాన్సర్ సంబంధించి తగిన అవగాహన కలిగి ఉండాలని., ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ,అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు.పురుషులలో ఊపిరితిత్తులు , జీర్ణకోశము, నోట్లో పుండ్లు ఉన్న ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. ఈనెలలో జరగబోయే ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించి వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు సూపర్వైజర్లు శ్రీనివాసరావు సురేష్ బాబు జ్యోతి సుజాత , ఎమ్మెల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్రవర్మలు భేటీ

**సిఎం చంద్రబాబు మంచి విజనరీ లీడర్ క్రిస్టోఫర్**

**చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వ్యాఖ్య**

**న్యూజిలాండ్ ప్రధానినీ రాష్ట్ర పర్యటన రావాలని ఆహ్వానించిన ఎమ్మెల్యేలు**

**ఏపీలో తయారైన కియా న్యూజిలాండ్లో కు ఎగుమతి**

**ప్రధానితో ఎమ్మెల్యేలు ఏలూరి,నరేంద్రవర్మ**





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7**

న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మలు భేటీ అయ్యారు.మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యేలు గురువారం న్యూజిలాండ్ ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధానితో ఎమ్మెల్యేలు ముచ్చటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కీలక అంశాలను ప్రధానమంత్రికి వివరించారు. దీంతో ఆయన సీఎం చంద్రబాబు తనకు చాలా బాగా తెలుసునని, మంచి విజనరీ లీడర్ అని కితాబిచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సారథ్యంలో నెలకొల్పిన కియా మోటార్స్ కార్లు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూజిలాండ్ కు వస్తున్నాయని ఎమ్మెల్యే ఏలూరి,నరేంద్ర వర్మ లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన సంస్కరణలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేపడుతున్నారని చెప్పారు. దీనికి తోడు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపేట వేస్తున్నట్లు ఎమ్మెల్యేలు వివరించారు. చంద్రబాబు అపార అనుభవం, ముందుచూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరం అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రావాలని ప్రధానమంత్రినిఎమ్మెల్యేలు ఏలూరి ,నరేంద్ర వర్మలు ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మార్చిలో అమరావతి పర్యటనకు వస్తానని ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మీ వంతుగా కృషి తోడ్పాటు అవసరమని, పెట్టుబడులతో వచ్చేవారికి చంద్రబాబు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నట్లు వివరించారు. న్యూజిలాండ్ నుంచి ఏపీకి భారీ పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రధానమంత్రిని ఎమ్మెల్యేలు ఆహ్వానించారు. ఎమ్మెల్యేల పర్యటన మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటనకు వచ్చామని ఎమ్మెల్యేలు వివరించారు. తొలుత ఎమ్మెల్యేలు ప్రధానమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలతో పాటు న్యూజిలాండ్ నేషనల్ పార్టీ ప్రతినిధులు శివ కిలారి, బాల వేణుగోపాల్ వీరం, టిడిపి న్యూజిలాండ్ కోఆర్డినేటర్ జితేందర్ నిమ్మగడ్డ, మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ నేతలు మద్దుకూరి దిలీప్, అశోక్ గోరంట్ల, న్యూజిలాండ్ ఎన్నారై టిడిపి అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం సందర్బంగా పంచారామాలకు, శ్రీశైలం, అరుణాచలం క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



**కావలి, పెన్ పవర్ నవంబర్ 7**

కార్తీకమాసం సందర్బంగా భక్తులు మరియు ప్రజల కోరిక మేరకు ప్రముఖ శైవక్షేత్రాలైన పంచారామాలు, శ్రీశైలం, అరుణాచలం లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శ్రీశైలం నందు వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనార్థం, కావలి డిపో నుండి ప్రత్యేక బస్సులు నవంబర్ మాసం ఆదివారాలు అనగా 10, 17, 24 తేదీలలో కావలి నుండి బయలుదేరి, సోమవారం స్వామి దర్శన అనంతరం శ్రీశైలం నుండి తిరిగి కావలికి బయలుదేరును.టికెట్ ధర పోను రాను 850 రుపాయలు మాత్రమే అని, నెంబర్ 94472 తో ఆన్లైన్ రిజర్వేషన్ పొందవచ్చని వివరించారు. కార్తీకమాసం సందర్బంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు, నవంబర్ 14వ తేదీ నాడు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని సర్వీస్ నెంబర్ 94472 ఆన్లైన్ రిజర్వేషన్ పొందవచ్చని,టికెట్ ధర పోను రాను 1400 రూపాయలు అని అన్నారు. పంచారామ క్షేత్రాలైన అమరారామం - అమరేంద్రుని ప్రతిష్ట ( అమరావతి ) సోమరామం - చంద్రుని ప్రతిష్ట, భీమవరం ( పశ్చిమగోదావరి ) క్షీరారామం - మహా విష్ణువు ప్రతిష్ట, పాలకొల్లు ( పశ్చిమ గోదావరి ) ద్రాక్షారామం -దక్షుని ప్రతిష్ట, ద్రాక్షారామం ( తూర్పు గోదావరి ) కుమారారామం - కుమారస్వామి ప్రతిష్ట,సామర్లకోట( తూర్పుగోదావరి ) సోమవారం ఒకే రోజులో దర్శనం చేసుకునే విధంగా నవంబర్ 10,17, 24 తేదీలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, ఆదివారం రాత్రి కావలి నందు బయలుదేరి, సోమవారం పంచారామ క్షేత్రాల నందు దర్శనం చేసుకుని స్వామి వార్ల ఆశీస్సులు పొందగలరని అయన పేర్కొన్నారు. టికెట్ ధర 2200 రూపాయలు, రిజర్వేషన్ సర్వీస్ నెంబర్ 95030 అని, టికెట్ బుకింగ్ చేసుకోదలచిన వారు %గిగిగి.బిచీరిజీశిబీళిదీజిరిదీలి.రిదీ% నందు, లేదా కావలి బస్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ లో కూడా టిక్కెట్లు పొందవచ్చని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వివరించారు. ఇతర వివరాలకు 9493913989 ( ట్రాఫిక్ సూపరింటెండెంట్ ) 9966009395 (అసిస్టెంట్ మేనేజర్ - ట్రాఫిక్ ) లను సంప్రదించాలని అయన కోరారు.

# విద్యార్థుల సామర్థ్యాలు ఉన్నతంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలి

**విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి**

**ఎఫ్ ఏ 2 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి.**

**అపార్ ఐడి కార్డు విద్యార్థులు అందరూ పొందే విధంగా కృషి చేయాలి**

**డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి.**

**ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.**

**వంటగది,పరిసర ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**అయ్యవారిపల్లె లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**





**కొమరోలు పెన్ పవర్, నవంబర్ 7**

విద్యార్థుల సామర్థ్యాలను ఉన్నతంగా ఉండేటట్లుగా వారిని తీర్చిదిద్దాలని కొమరోలు ఎంఈఓ రెండు బొర్రా వెంకటరత్నం అయ్యవారిపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోరారు. గురువారం ఆయన అయ్యవారిపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను, వర్కు బుక్కులను ,పాఠశాలలోని అన్ని రకాల రికార్డులను పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పలు సూచన సలహాలు ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని, పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఏ2 పరీక్షల జవాబు పత్రాలను త్వరగా మూల్యాంకనం చేసి ఆన్లైన్లో మార్కులు అప్లోడ్ చేయాలని ఆయన కోరారు. అపార్ ఐడి అందరు విద్యార్థులు కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంట చేసే గది ,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచనలు జారీ చేశారు. ఆ కార్యక్రమంలో సిఆర్పి ఆంజనేయులు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ వెంకటరత్నం సి ఆర్ పి ఆంజనేయులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# యువతకు ఉద్యోగ కల్పన



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 7**

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన సోమవారం రోజున ప్రభుత్వ బాలుర ఐటిఐ కళాశాల ఒంగోలులో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్ తెలిపారు.ఈ జాబ్ మేళాకు జోయాలుకాస్ జ్యువెలరీ, ఎన్.ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, కోల్గేట్ పామోలివ్ ,ఎస్బిఐ పేమెంట్స్,ఇన్ స్టా కార్ట్ సర్వీసెస్ కంపెనీలు పాల్గొనుచున్నాయి .కావున జిల్లాలోని 19 సం,, నుండి 30 సం,, మధ్య గల ,ఇంటర్ డిగ్రీ ఐటిఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ఆధార్ కార్డు సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు . ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 14,000 నుండి 25,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరములకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఈ విద్యాసాగర్ :7989244381 నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

# సంఘటన పర్వ్ సభ్యత్వ నమోదు సమావేశం

**బీజేపీ నాయకులు**



**ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 7**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు క్రియా శీలక సమావేశం ఒంగోలు విష్ణు ప్రియ కళ్యాణ మండపం లో జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి ఆధ్వర్యం లో జిల్లా సభ్యత్వ నమోదు ఇంఛార్జి ,రాష్ట్ర బీజేపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ ముఖ్య అతిథిగా,జిల్లా ఇన్చార్జి రవి శంకర్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యత్వ నమోదు ఇంఛార్జి షేక్ బాజీ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ఈ నెల 15 తేది ముగియనుందని ప్రతి మండల అధ్యక్షులు తప్పని సరిగా క్రియా శీలక సభ్యత్వం పొందడానికి 25 మంది చేత 50 సభ్యత్వాలు చేర్పించాలని తెలియజేశా. ఈ సమావేశంలో త్వరలో జరగనున్న మండల అధ్యక్షుల నియామకం కు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ను ప్రకటించసారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి, ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల,సీనియర్ నాయకులు కమలాపాటి చంద్ర మోహన్,యువ నాయకులు కె కృష్ణ పాల్గొన్నారు.

# క్షతగాత్రుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

**మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహకారం**



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 7:**

బాపట్ల:పేదలను ఆదుకోవడం కోసం ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ తరపున ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం ఆనందాన్ని కలిగిస్తుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ట్రెజరర్ జోగి సువర్ణరాజు అన్నారు. బాపట్ల మండలం గుంటూరు రోడ్డు లోని కొండబోట్ల వారి పాలెం వెళ్ళు రహదారి ఆనుకొని ఉన్న యానాది కాలనీకి చెందిన వెంకటరత్నం అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బాధితుడికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ సువర్ణ రాజు మాట్లాడుతూ బాధితుడు రోడ్డు ప్రమాదానికి గురై స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పొందినప్పటికీ నడుము పై తగిలిన గాయం తగ్గకపోవడంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స కోసం వెళ్లగా వారు గుంటూరు వెళ్లాలని తెలిపారు అన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన బాధితులు ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మెరుగైన వైద్యం చేయకపోవడం కోసం గుంటూరు వెళ్ళేందుకు కూడా నగదు లేకపోవడంతో విషయం తెలుసుకున్న తమ సభ్యులు ఆర్గనైజేషన్ కమిటీ దృష్టికి విషయానికి తీసుకువచ్చారన్నారు. బాధితుడు గుంటూరు వెళ్లి మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్,బండి శ్రీనివాసరావు,యాశం రాజా రమేష్, చెల్లి అశోక్ కుమార్, మద్దిబోయిన గోపి,పవన్,విన్నకోట శ్రీనివాసరావు,పవన్,బండ్రెడ్డి అంకమ్మరావు, యలవల శ్రీనివాసరావు, దండమూడి దాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యమ్మాయ పంటల వైపు దృష్టి సారించాలి


**మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్**




**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 7**

రైతులు పొగాకు పంటపై కాకుండా ఇతర పశ్చిమాయ పంటల వైపు కూడా దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు గురువారం నాడు మండలంలోని మూగచింతల, కొండయ్య పాలెం గ్రామాల్లో వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ రైతులతో సమావేశం జరిపి , పొగాకు కాకుండా ప్రత్య మాయ పంటల పట్ల అవగాహన కలిగించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా పొగాకు ధరలు ఎక్కువగా ఉండటంతో రైతులు ఆ పంట పట్ల మక్కువ చూపిస్తున్నారని చెప్పారు అయితే పొగాకు ధరను తగ్గించాలనే ఆలోచనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు పొగాకు పంట కాకుండా రైతులు ఇతర ప్రత్య మాయ పంటలైన బొబ్బర, శనగ, మినుములు, జొన్న తదితర పంటల వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు పొగాకు పంట కంటే అతి తక్కువ పెట్టుబడులతో ఇతర పంటలను సాగు చేయవచ్చని వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ సూచించారు ఆయా కార్యక్రమాల్లో ఉద్యానవన శాఖ అధికారి సంధ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ వీరబ్రహ్మం మృతి





**పెన్ పవర్, నవంబర్ 7, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం మాజీ ఎంపీపీ కాశి పోగు వీరబ్రహ్మం (70) అనారోగ్య కారణంతో మృతి చెందాడు. సంతమాగులూరు మండలంలోని మక్కిన వారి పాలెం గ్రామానికి చెందిన కాశి పోగు వీరబ్రహ్మం 2009 నుండి 2014 వరకు సంతమాగులూరు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. గత కొద్దిరోజుల నుండి అనారోగ్య కారణంగా బాధపడుతుండటంతో హైదరాబాద్ లోని వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరబ్రహ్మం మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ ఏఎంసీ చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, మండల నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి చింతా రామారావు, మాజీ ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు, గొట్టిపాటి చౌదరి బాబు, ఏలూరి శ్రీనివాసరావు, తేళ్ల శ్రీనివాసరావు తదితర నాయకులు వీరబ్రహ్మం మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీర బ్రహ్మం కు భార్య, ఇద్దరు కుమారులు , ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

## మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు ఆదేశించారు. గురువారం నాడు పట్టణానికి మంచినీటి సరఫరా అయ్యే పందరిపురం (రిజర్వాయర్ ) హెడ్ వాటర్ హౌస్ లోని వాటర్ ట్యాంక్ క్లినింగ్ తేదీని, వాటర్ హౌస్ లోని వాటర్ ట్యాంకర్ల వాహనాల ద్వారా రోజువారీగా పట్టణంలో ఏ ఏ ప్రాంతాలకు నీరు సరఫరా చేస్తున్నారో నమోదు చేసే రిజిస్టర్ ను పరిశీలించారు, తదుపరి పురుషోత్తమ పట్టణం సుగాలి కాలనీ శాంతి నగర్ చర్చి ప్రాంతం తో పాటుగా అది ఆంధ్ర కాలని తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను ఆయన తనిఖీ చేశారు, పారిశుద్ధ పనుల నిర్వహణపై సుగాలి కాలనీ, శాంతి నగర్,పురుషోత్తమ పట్నం లోని అక్కడి స్థానికులతో సంతృప్తిగా ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు, పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని సచివాలయ సెక్రెటరీలకు శానిటేషన్ మేస్త్రులకు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. రహదారులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ,స్వచ్ఛ చిలకలూరిపేటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## శిశు ఆరోగ్యం.. మంచి భవితవ్యం



**పెన్ పవర్ పామూరు నవంబర్ 7**

నవజాత శిశువులు ఎల్లప్పుడూ ముందుగానే వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉన్నందున, అమెరికాతో కలిసి ఉన్న యూరోపియన్ దేశాలు ఏటా నవంబర్ 7న శిశు రక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. పిల్లల రక్షణ మరియు సంక్షేమం కోసం ప్రపంచ కార్యక్రమాలతో ఈ రోజును జరుపుకుంటారు అని ఎం. వి. ఎస్. పార్వతి అన్నారు.మండలంలోని వగ్గంపల్లి మెయిన్ అంగన్వాడీ కేంద్రం నందు "ప్రపంచ శిశు సంరక్షణ దినోత్సవం" సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వి. ఎస్. పార్వతి ఆధ్వర్యంలో తల్లులు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడ మైనది అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి1000 రోజుల వరకు పిల్లల సంరక్షణ ఎంతో కీలకమైనదని, రెండు సంవత్సరముల వరకు చిన్నారుల పెరుగుదల, అభివృద్ధి, ఆరోగ్యం అత్యంత కీలకమని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, తదుపరి ఆహారంలో పోషకాలను జోడించి ఇవ్వాలన్నారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పోషకాహారం శిశువు పుట్టుక తర్వాత ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుందని, తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండాలంటే తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల శుభ్రత, పోషకాహారం, తాగే నీరు, పీల్చే గాలి, రోగ నివారణ, టీకాలు ,వ్యాధినిరోధకత పెంపు తదితర విషయాలపై సూపర్వైజర్ తల్లులకు, గర్భిణి స్త్రీలకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఎక్కువ శాతం మరణాలు పుట్టిన తర్వాత 28 రోజుల కాలంలోనే సంభవిస్తున్నాయని, సరైన సంరక్షణ పద్ధతులను పాటిస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎల్. దేవి శ్రీ, సహాయకురాలు నారాయణమ్మ గ్రామంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ ఎం సునీత ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు

**దొనకొండ నవంబర్ 07 పెన్ పవర్**

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఎం సునీత ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు ఇందులో భాగంగా అందరికీ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ అందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు అంతేకాకుండా క్యాన్సర్ పై విజయం స్కానింగ్ తో సాధ్యమంటూ ముందస్తు పరీక్షలు క్యాన్సర్ నుండి రక్షించుకోవచ్చని ప్రతి ఇంటి వద్దనే పదారు సంవత్సరంలో నిండిన పౌరులందరికీ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని డాక్టర్ ఎం సునీత తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సునీత మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన లేక లక్షల లక్షలు ఆసుపత్రులకు పెడుతున్నారు అంటూ తొలి దశలో గుర్తిస్తే దాన్ని నివారించవచ్చని ప్రతి ఒక్కరికి ఇంటింటా పరీక్షలు నిర్వహిస్తున్నామని పదార్ సంవత్సరంలో నిండిన ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ పై విజయం పరీక్షలతోనే సాధ్యమని నినాదాలతో అవగాహన చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఎం సునీత మరియు హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, మెయిల్ సూపర్వైజర్ అలెగ్జాండర్ ప్లానింన్ స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి ఆశాలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల ఉత్పత్తుల కొనుగోలు విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది - ప్రత్తిపాటి

రాష్ట్రంలోనే తొలి పత్తి కొనుగోలు

కేంద్రాలను చిలకలూరిపేటలో ప్రారంభించడం ఎంతో సంతోషదాయకం...





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07:**

రాష్ట్రంలో తొలి పత్తి కొనుగోలు కేంద్రాలు రెండింటినీ ముందుగా మన నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం నియోజకవర్గ రైతాంగానికి ఎంతో మేలు చేసే విషయం అని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తిమ్మాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీనివాస కాటన్ మిల్స్ నందు సీ,సి,ఐ, వారు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ తొలి రోజే వేమెంట్ మరియు మాయిశ్చర్ టెస్టింగ్ వంటి అంశాలను పరిశీలించి నాణ్యత గల పత్తికి 7521/- రూపాయలు ధరను నిర్ణయించి,7,124/- రూపాయల వరకూ రైతులకు క్వింటాలుకు అందించటం జరిగింది అని, ఇక్కడి కోనుగోలు కేంద్రం సీనియర్ కమర్షియల్ అధికారి రమేష్ కి అన్ని విధాలా మార్కెటింగ్ అధికారులు నుండి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇటీవల కాలంలో పత్తి పంట కు సోకిన పింక్ బౌల్ తెగులు అకాల వర్షాలు కారణంగా పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, కనీసం 10 క్వింటాలు అయినా దిగుబడి వచ్చి ఉంటే రైతు కొంతవరకూ బయట పడి ఉండే వాడని, కానీ ప్రస్తుత పరిస్థితులలో 6 క్వింటాలు కంటే దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు.అందుకే కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొంత మొత్తాన్ని సబ్సిడీగా చెల్లించి పత్తి కొనుగోళ్లు చేస్తున్నారని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్మి నష్టపోవద్దని, యార్డు కు తెస్తే రవాణా ఖర్చు పెరుగుతుందని , నేరుగా ఫాక్టరీల వద్దనే కొనుగోళ్లు చేపడుతున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పత్తి రైతులు సంక్షోభంలో ఉన్నారని, కనీసం వారికి కూలీలు కూడా ఈ ప్రాంతంలో దొరికే పరిస్థితి లేదని , సుదూర ప్రాంతాల నుంచి కూలీలను తెచ్చుకుని పనులు చేయించుకునే దుస్థితి నెలకొన్నదని ప్రత్తిపాటి తన బాధను ఈ సందర్భంగా వ్యక్తపరిచారు.స్వామినాథన్ సిఫారసులు అమలు చేసే కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల డ్రోన్ కల్చర్ ను పెంచేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్,అర్ డి శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే ఈ ప్రభుత్వ లక్ష్యం - ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07:**

దేశంలోనే ఒక ఉద్యమంలా డ్వాక్రా సంఘాలను చైతన్యవంతం చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, వారి మానస పుత్రిక అయిన ఈ డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేసే క్రమంలోనే,డ్వాక్రా సంఘ సభ్యులకు ఈ ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని టిటిడి కళ్యాణ మండపం నందు డి ఆర్ డి ఎ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాపారవేత్తలుగా డ్వాక్రా మహిళలను చేసే ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడటం జరిగింది.3 మండలాల పరిధిలో 42,000 మంది మహిళలు ఈ డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, వారందరూ ఈ శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, షూరిటీ లేని రుణాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఒక్క ఎన్,పీ,ఏ, ఖాతా కూడా లేకుండా నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాలు ఉన్నాయని లీడ్ బ్యాంక్ మేనేజర్ రాం ప్రసాద్ తెలియజేయడం తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని, ఎక్కడా కూడా లీడర్లు, వివో ఏలు సి సి లు అవకతవకలకు పాల్పడకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఇర్లపాడు,నాదెండ్ల, సాతులూరు, గణపవరం, కావూరు, యడ్లపాడు, తిమ్మాపురం, సందెపూడి గ్రామాలలో పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని, ఎంతటి వారినైనా డ్వాక్రా మహిళలకు అన్యాయం చేస్తే సహించను అని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 992 డ్వాక్రా సంఘాలకు 70 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కును అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి, బాలు నాయక్,డి,పి,ఎం,ఎల్,హెచ్, సి హెచ్ శ్రీనివాస్, వెలుగు సిబ్బంది, ఏపీ ఎం లు, సి సి లు మరియు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్,3 మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యం, కామినేని సాయి బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేకాట ఆడుతున్న 5గురి పై కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ ఐ అనిల్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 07**

రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కు బొప్పిడి గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్నారని రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ అనిల్ సిబ్బంది తో కలిసి పేకాట ఆడుతున్న ప్రాంతానికి వెళ్లగా అక్కడ డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 12,400/-లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## పాజర్ల, మొగుళ్లూరులో నూతన దంపతులను ఆశీర్వదించిన బుర్రా



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 07:**

మండలంలోని పాజర్ల మరియు మొగుళ్లూరు గ్రామాలకు చెందిన నూతన వధూవరులను కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ఆశీర్వదించి, వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా బుర్రా మధుసూదన్ తొలుత మొగుళ్లూరు గ్రామంలో గౌడపేరు శ్రీను కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి, అనంతరం పాజర్ల గ్రామంలోని పాటి నవీన్ దంపతులకు కూడా ఆశీర్వదించి, ఇరువురికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ కార్యక్రమ నివాసలలో కొంత సమయం వారి కుటుంబ సభ్యులతో గడిపి, వారు అందజేసిన తేనీటి విందును స్వీకరించారు. అనంతరం ఆయా గ్రామాల నాయకులతో కొంత సమయం ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బుర్రా వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనింగ్, వైసీపీ వివిధ విభాగాల సభ్యులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలమనేరు ఎస్వీ.సీ.ఆర్. డిగ్రీకళాశాలలో నేడే జాబ్ మేళా




**పలమనేరు నవంబరు 07,(పెన్ పవర్):**

ఆంధ్రరాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్,సీడేప్ మరియు డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా నేడు అనగా 8వతేదీ శుక్రవారం స్థానిక ఎస్వీ.సి.ఆర్.ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.వెంకటేసులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందులో భారత్ ఫైనాన్సిల్ ఇన్క్లూజివ్ లిమిటెడ్ (ఇండూసిన్డ్ బ్యాంక్), శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,దొడ్ల డైరీ లిమిటెడ్,ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నారన్నారు. ఇందులో కనీస విద్యార్హత పదవ తరగతి,ఇంటర్,ఐటిఐ మరియు డిగ్రీ ఫెయిల్ లేదా పాస్,డైరీ టెక్నాలజీ అయిన 18 సం" నుండి 30 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు.ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలు కొరకు సిసింద్రీ 8465830771, లోకేష్ 9963561755 లకు సంప్రదించాలన్నారు.

## కాలువలో మృతదేహం లభ్యం


**వేటపాలెం, పెన్ పవర్, నవంబర్ 07**

వేటపాలెం స్ట్రెట్ కట్ కాలవలో బస్సుల బ్రిడ్జి బావుల వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.కాలువలో తేలుతూ సుమారు 45 ఏళ్ల వ్యక్తి మృతదేహం ఉండటంతో చేపలు పట్టడానికి వచ్చిన జాలర్లు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సైవెంకటేశ్వర్లు స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కాలవలోనుంచి బయటకు తీయించి పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.



# అయ్యప్ప అంబలం పూజ గోడ పత్రిక ఆవిష్కరించిన: వంశీ



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 07:**జివియంసి 74 వార్డు దయాల్ నగర్ సాయిబాబా గుడి ఆవరణంలో వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి చేతుల మీదుగా అయ్యప్ప స్వామి అంబలం పూజ గోడ పత్రికను ఆవిష్కరించారు. నవంబర్ 24వ తేదీఉదయం 8. గంటలకు హై స్కూల్ రోడ్ సాయిరాం నగర్ సింహగిరి హాస్పిటల్ వెనుక హాట్ చాట్ శివ ఆధ్వర్యంలో అంబలం పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . అయ్యప్ప భక్తులు. భవాని భక్తులు. శివ భక్తులు. మాల ధరించిన భక్తులందరూ పూజా కార్యక్రమానికి పాల్గొని రాణి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి హాట్ చాట్ శివ దంపతులను ఆశీర్వదిస్తారని సాయిరాం నగర్ కమిటీ సభ్యులు కోరారు.

## 61,62, వార్డు మల్కాపురం, ప్రకాష్ నగర్ లో

- ప్రజాదర్బార్కు ప్రజల నుంచి విశేష స్పందన
- కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గణబాబు





**ములగాడ,పెన్ పవర్, నవంబర్ 07.** :జీ.వీ.ఎం.సి. పరిధి పశ్చిమ నియోజకవర్గం 61 62 వ వార్డ్ మల్కాపురం ప్రకాష్ నగర్ లో గురు వారం ఉదయం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సా మాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు. ఇంటి పనుల పేరు మార్పుల కొరకు పెద్ద సంఖ్యలో దరఖా స్తులు వచ్చాయి. అప్పటికప్పుడు అధికారుల సమక్షం లో ఎమ్మెల్యే గణబాబు పరిష్కారానికి చొరవ చూపారు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారుల తో త్వరతిగతన సమస్యల పరిష్కారం లాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో జోన్-5, జోనల్ కమిషనర్ బి.రాము. విద్యుత్ అధికారులు ఎ.డి, . జీ.వీ.ఎం.సీ. అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్ల యర్స్, హౌసింగ్ అధికారులు, సచివాలయం ఉద్యోగులుమరియు తె.దే.పా.నాయకులు పాల్గొన్నారు

## ఈనెల 11న జనసేన పార్టీ అత్యవసర సమావేశం

- జనసేన మండల నేతలు పిలుపు



**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 7:**మండలంలోని ఉన్న జనసేన పార్టీ అభిమానులకు వీర మహిళలకు ఈనెల 11న అత్యవసర పార్టీ సమావేశం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ మహిళా మండల అధ్యక్షురాలు సిగ్గే భావన సాయి జయంతి బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబు, సుధీర్ లు తెలిపారు. కృష్ణ దేవి పేట అల్లూరి పార్కులో జరిగే జనసేన పార్టీ అత్యవసర సమావేశానికి పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్య ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ఉన్న పార్టీ అభిమానులు కార్యకర్తలు వీర మహిళలు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### డిబిఎస్ కళాశాలలో రెండవ రోజు

# అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు







**కావలి : పెన్ పవర్ నవంబర్ 7**

గెలుపే లక్ష్యంగా ఆత్మీ విశ్వాసంతో క్రీడల్లో పోటీ పడాలని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం రెండవ రోజు డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అండర్ 19, 68వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా దామిశెట్టి సుదీర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడల స్థాయిలో కబాడీ ఆడేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందని అయినా తెలియజేశారు . అలాగే డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న రెండో రోజు అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్స్ 13 జిల్లాల నుండి వచ్చిన కబాడీ జట్లలో రెండో రోజు భాగంగా 7టీమ్ లో సెమీఫైనల్స్ కి ఈస్ట్ గోదావరి వర్సెస్ నెల్లూరు ఫస్ట్ సెమీఫైనల్ జరిగింది. ఈ ఫైనల్లో ఈస్ట్ గోదావరి గెలిచి ఫైనల్ కి ఎంటర్ అయింది అని అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆర్గనైజర్ సెక్రెటరీ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు,మరియు టీచర్స్ ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్, నెల్లూరు జిల్లాఅండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,వై. సత్యనారాయణ , జేబీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి, డి వి ఎస్ కాలేజీ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. రమేష్ బాబు, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తెదేపా సభ్యత్వ నమోదు





**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 07**

సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలని,దీనిని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక బీసీ రోడ్డు,కాకతీయ కూడలిలో 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో పల్లా మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలన్నదే పార్టీ ఉద్దేశ్యం అని అన్నారు.కార్యకర్తల సమిష్టి కృషి వలనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెదేపాకు అఖండ మెజారిటీని అందించారని గుర్తు చేశారు.వాడవాడలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృత%శీ% చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.అనంతరం అక్కడికి వచ్చిన వారికి సభ్యత్వం ఇచ్చి యాప్ ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు,వార్డు అధ్యక్షుడు రట్టి వాసు,కాకి స్వరూపా రాణి,కృష్ణ,వేంకటేశ్వర రావు,మంగ,దేముడు,సుజాత,జయమ్మ,నాగేశ్వరరావు,కామేశ్వరరావు,ఎల్ వి రమణ,చిన్న,గురుమూర్తి,రాజు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు విఓఏ మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి... ?





- వెలుగు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి...?
- కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలి... ?
- కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు డిమాండ్...!

**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 7:**వెలుగు విఓఏ సమస్యలపై నిరాహార దీక్షకు పోరాటానికి వైయస్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ మండలంలో వెలుగు కార్యాలయం వద్ద వివో ఏ లకు ఎంపీపీ బడుగు రమేష్ బాబు సంఘీభావం తెలిపారు. సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ... వెలుగు సిబ్బంది డిగ్రీ పేజీలు చదువుకొని వేరే ఉద్యోగానికి వెళ్లలేక వయసు పైబడి దీనిని నమ్ముకుని సుమారు 15 సంవత్సరాల నుండి డ్వాక్రా మహిళ గ్రూపులకు చాలా ఉత్తమ సేవలు అందిస్తున్నారు గత రాష్ట్ర ప్రభుత్వం వెలుగు సిబ్బందిని నిర్వీర్యం చేసే కుట్రగా మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ తీసుకొచ్చింది వెలుగు ఉద్యోగస్తులు అనేక పోరాటాలు చేయటం వలన దానిని ఆపివేయడం జరిగింది ఈరోజు వెలుగు ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని ర్యాలీగా వెళుతూ తాహసిల్దార్ , ఎంపీడీవో లకు మెమోరండం సమర్పించడం జరిగింది కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వెలుగు సిబ్బందికి ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలి మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా సమాన పనికి సమన వేతనం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వైయస్ కాంగ్రెస్ పార్టీ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ , పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి లు సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ గిరిజన నాయకులు ఈ సమస్య పైన స్పందించాలని వైయస్ కాంగ్రెస్ పార్టీ నుండి కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము

ఈ కార్యక్రమంలో సిఐటియు సిపిఎం నాయకులు వై అప్పలనాయుడు, ఎస్ సూరిబాబు వివో ఏలు తదితరులు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.

## షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగాలు స్థానిక గిరిజనలతోనే భర్తీ చేయాలి:ఆదివాసీ జెఎసి

ముఖ్యమంత్రికి ఆదివాసీ జెఎసి వినతిపత్రం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 7:**షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు స్థానిక గిరిజనలతోనే భర్తీ చేయాలని

మండల తహాశీల్ధార్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు,జికె వీధిమండల కన్వీనర్ కొర్ర బలరాం,ప్రధాన కార్యదర్శి బత్తుల సిద్దార్థ మార్క్,మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు లకే రామచంద్రుడు,అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొర్ర మల్లేశ్వర్రావు వినతిపత్రం పంపించారు.వివరాల్లోకి వెళ్తే 5వ షెడ్యూల్ ప్రాంతము,ఆర్టికల్ 244(1) పేరా 5(1) లో మార్పులు చేర్పులు చేసి,షెడ్యూల్ ఏరియాలో ఉపాధ్యాయ మరియు ఇతర ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయుటకు గిరిజన సలహా మండలి(టిఎసి)తీర్మానాన్ని చేయుటకు తగిన సహాయ సహకారాలు చేయమని కోరారు.ఏజెన్సీ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని రంగాలలో బాగా వెనుకబడిన ఆదివాసి ప్రజలను అభివృద్ధి పదంలో తీసుకురావటం కొరకు ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏలు ఏర్పాటు, గురుకుల పాఠశాలలు మరియు కాలేజీలు ఏర్పాటు,బెస్ట్ ఎవైబుల్ స్కూల్ ఏర్పాటు మరియు స్థానిక గిరిజన అభ్యర్థులతో లోకల్ క్యాడర్ పోస్టులు భర్తీ కొరకు 29 జిఓలు వివిధ ప్రభుత్వ 25 శాఖలకు సంబంధించి ఇచ్చి ఉన్నారని,

1986 నుండి 2000 సంవత్సరం వరకు స్వర్గీయ ఎన్టీరామారావు,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిల కాలంలో జరిగి ఉన్నాయని,స్వర్గీయ ఎన్టీరామారావు జిఓ 275ని1986 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు జిఓ 3 ముఖ్యమంత్రిలుగా ఉన్న సమయంలో ఇచ్చి ఉన్నారని,ఈ జిఓల ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న లోకల్ క్యాడర్ ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసినారు. గౌరవ సుప్రీంకోర్టు వారు ఆర్టికల్ 244(1) పేరా 5 (1) ప్రకారం రాజ్యాంగంలో ఉన్న అధికారం చట్టాలలో మార్పులు చేర్పులు చేసుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంతానికి నోటిఫికేషన్ ద్వారా వర్తింప చేయవచ్చు కానీ జిఓ నెం 3 రూల్స్ లో మార్పు చేసినందున ఈ జిఓను సుప్రీంకోర్టు కొట్టి వేయడం జరిగింది.భారత రాజ్యాంగం ఆర్టికల్ 244 పార్ట్ %శ% షెడ్యూల్డ్ మరియు ట్రైబల్ ఏరియాస్ ఆర్టికల్ 244(1),5 వ షెడ్యూల్ ప్రాంతాలు మరియు షెడ్యూల్డ్ తెగల పరిశీలన మరియు నియంత్రణకు సంబంధించిన నిబంధనలు ఈ షెడ్యూల్ ప్రాంతముకు సంబంధించి ఈ ప్రాంత గిరిజనల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు గిరిజన సలహా మండలి ద్వారా తీర్మానాలు చేస్తారు. పేరా 5(1) అనుసరించి పార్లమెంట్ చట్టాలను కానీ, రాష్ట్ర శాసన సభ చట్టాలను కానీ తగిన మార్పులు చేర్పులతో గవర్నర్ ఈ ప్రాంతానికి నోటిఫికేషన్ ద్వారా వర్తింపచేస్తారు.5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ నిమిత్తం గవర్నర్ నిర్ణయం తీసుకొనుటకు గిరిజన సలహా మండలి తీర్మానం కొరకు ఫైల్ పంపియున్నారు. ఈ విషయం గిలిజన సలహా మండలి వద్ద పెండింగ్ లో ఉన్నది.ఈ ప్రక్రియ షెడ్యూల్ ప్రాంత ఆదివాసీల అభివృద్ధి కాంక్ష, లక్ష్యము నెరవేరుట కొరకు పేరా 5(1) ఎక్స్టెన్షన్ మరియు మోడిఫికేషన్ చేయించాలని వినతి పత్రంలో కోరారు.